# సమగ్ర చేనేత అభివృద్ధి పథకము (ఐ.హెచ్.డి.యస్.)

పదవ పంచవర్ష ప్రణాళిక కాలములో అమలులో ఉన్న నాలుగు చేనేత అభివృద్ధి పథకాలైన దీన దయాళ్ హత్ కార్గ్ ప్రోత్సాహక్ యోజన, సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకము, వర్కుషెడ్డుతో కూడిన గృహనిర్మాణ పథకము సమగ్ర చేనేత శిక్షణా పథకములలోని అన్ని అంశములతో కూడిన సమగ్ర చేనేత అభివృద్ధి పథకమును చేనేత అభివృద్ధి కమీషనరు వారు రూపొందించి 11వ పంచవర్ష ప్రణాళిక కాలములో అమలు జరుపుటకు నిశ్చయించినారు.

## పథక ముఖ్య ఉద్దేశ్యములు:

1. చేనేత కార్మికులను గ్రూపులుగా ఏర్పాటు చేయుట.
2. స్వయం సమృద్ధి సాధించే దిశగా చేనేత కార్మికుల గ్రూపులను అభివృద్ధి చేయుట.
3. సహకార, సహకారేతర చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చుట.
4. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వైవిద్యభరితమైన ఉత్పత్తులను తయారు చేయుటకు అవసరమగు నైపుణ్యములు పెంపొందించుటకు చేనేత కార్మికులకు శిక్షణ ఏర్పాట్లు.
5. ఉత్పాదకతను పెంచి నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడానికి చేనేత కార్మికులకు తగు వసతులు ఏర్పాటు చేయుట.
6. క్లష్టర్ యొక్క అవసరాలకు తగిన విధంగా సరళతరమైన ఆలోచనలకు అవసరమైన ఉత్పాదకాలను సమకూర్చుట.
7. మార్కెట్టుకు అనుకూలమైన ఉత్పతుల తయారీ కొరకు పారిశ్రామిక వేత్తలు, వృత్తి నిపుణులను అనుసంధానించుట.
8. ఆర్థిక సంస్థల నుండి/బ్యాంకుల నుండి రుణ సదుపాయములను పొందుటకు అవసరమగు సహాయ సహకారములు అందించుట.

## సమగ్ర చేనేత అభివృద్ధి పథకము క్రింద ఆర్థిక సహాయము లభించు కాంపోనెంట్స్ (అంశములు)

| క్రమ సంఖ్య | ప్రధాన కాంపోనెట్స్ | ఉప కాంపోనెట్స్ |
|---|---|---|
| ఎ. | “300-500 వరకు మగ్గములు వున్న క్లష్టర్ కు సహాయము | 1. క్లష్టర్ ప్రాథమిక సర్వే<br>2. కన్సోర్టియం ఏర్పాటు చేయుట<br>3. ముడిసరుకుల సరఫరా |

| | | |
|---|---|---|
| | | 4. డిజైన్ ల అభివృద్ధి/వైవిధ్య భరితమైన ఉత్పాదనలు<br>5. మౌలిక వసతుల కల్పన/కామన్ ఫెసిలిటి సెంటర్<br>6. పబ్లిసిటీ/మార్కెటింగ్<br>7. ప్రాజెక్టు అమలు వ్యయము<br>8. ప్రాథమిక ఉత్పాదకాలు<br>9. వృత్తి నైపుణ్యములో పెంపుదల<br>10. వ్యక్తిగత వర్క్ షెడ్ల నిర్మాణం |
| బి. | నిర్దేశిత క్లస్టర్ వెలుపలయున్న చేనేత కార్మికులను గ్రూపులుగా ఏర్పాటు చేయుట. | 1. ప్రాథమిక ఉత్పాదకాలు.<br>2. వ్యక్తిగత వర్క్ షెడ్ల నిర్మాణం.<br>3. వృత్తి నైపుణ్యముల పెంపుదల |
| సి. | చేనేత సంస్థలకు సహాయము | 1. మార్కెటింగ్ ప్రోత్సాహకాలు. (మార్కెటింగ్ ఇన్సెంటివ్)<br>2. చేనేత సంస్థలను పటిష్టపరచుట |
| డి. | ఇతరములు | 1. వినూత్నమైన ఆలోచనలు.<br>2. పబ్లిసిటీ, మానిటరింగ్ పర్యవేక్షణ శిక్షణ మరియు మూల్యాంకనా పద్దతులు. |

**I. 300 నుండి 500 వరకు చేనేత మగ్గములుయున్న నిర్దేశిత క్లస్టర్ కు వివిధ కాంపోనెంట్స్ క్రింద లభించు సహాయము.**

| క్రమ సంఖ్య | అంశము | క్లష్టరుకు ఆర్థిక సహాయము | నిధుల భాగస్వామ్యము | | |
|---|---|---|---|---|---|
| | | | కేంద్రము | రాష్ట్రము | సంస్థ లబ్ధిదారులు |
| 1. | ప్రాథమిక సర్వే, విశ్లేషణాత్మక పరిశీలన / స్వయం సహాయక బృందముల ఏర్పాటు | రూ.1.25 లక్షలు – (రెండు విడతలుగా) | 100 % | --- | --- |
| 2. | కన్సోర్టియం ఏర్పాటు | రూ.50,000/-లు | 100 % | --- | --- |
| 3. | నూలు డిపో ఏర్పాటుకు కార్పస్ ఫండ్ | రూ.3.00 లక్షలు – | 100 % | --- | --- |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 4. | డిజైన్ ల  అభివృద్ధి / ఉత్పాదక వైవిధ్యము | రూ.3.00 లక్షలు (కంప్యూటర్ సహాయ టెక్స్ టైల్ డిజైన్ వ్యవస్థ, మార్కెటింగ్ సరళి ముందు చూపుల వ్యవస్థ కొనుగోలు | 50 % | 50% | --- |
| | | రూ.6.00 లక్షలు, 3 సంవత్సరముల కు డిజైనర్ సేవలు పొందుటకు | 100% | --- | --- |
| 5. | కామన్ ఫెసిలిటి సెంటర్ / డైహౌస్ | రూ.30.00 లక్షలు కామన్ ఫెసిలిటి సెంటర్ /  డైహౌస్ నిర్మాణ నిమిత్తం | 100%<br>80% | □□□<br>20% | --- |
| 6. | పబ్లిసిటీ / మార్కెటింగ్ (మొత్తము ప్రాజెక్టు వ్యయంలో 20 శాతము) | రూ.50,000/- లు ప్రకటనలు బ్రోచర్ లు కాటలాగ్ ల కొరకు (3 సంవత్సరములకు) | 75% | 25% | --- |
| | | రూ.6.00 లక్షలు మూడు ఎగ్జిబిషన్ల నిర్వహణ నిమిత్తము (3 సంవత్సరములకు) | 75% | 25% | --- |
| | | రూ.3.00 లక్షలు (ఆరు కొనుగోలు దారులు అమ్మకం దారుల సమావేశాలకు (3 సంవత్సరములకు) | 75% | 25% | --- |
| | | రూ.1.00 లక్షలు మార్కెట్ సర్వే | 75% | 25% | --- |
| | | రూ.3.00 లక్షలు, ఎక్స్ పోజర్ విజిట్స్ | 100% | --- | --- |
| | | రూ. 25,000/- లు వెబ్ సైట్ అభివృద్ధి | 100% | --- | --- |
| 7. | ప్రాజెక్టు అమలు వ్యయం | రూ.7.20 లక్షలు.  (సంవత్సరమునకు రూ.2.40 లక్షల చొప్పన 3 సంవత్సరములకు) | 100% | --- | --- |
| 8. | ప్రాథమిక ఉత్పాదకాలు (చేనేత కార్మికుని ఒక్కంటికి) | రూ.6,000/- లు మార్జిన్ మనీ | 70 % | 20% | 10% |
| | | రూ.8,000/- లు నూతన మగ్గముల కొనుగోలు నిమిత్తము | 70 % | 20% | 10% |
| | | రూ.4,000/- లు డాబీ కొనుగోలు | 70 % | 20% | 10% |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | రూ.6,000/- లు జాకార్డ్ కొనుగోలు | 70 % | 20% | 10% |
| | | రూ.2,000/- లు ఇతర పరికరములు కొనుగోలు | 70 % | 20% | 10% |
| 9. | వ్యక్తిగత వర్క్ షెడ్ నిర్మాణ నిమిత్తము | 20 చ.మీ. స్థలములో నిర్మాణము గావించుటకు (పేదరిక స్థాయి దిగువన ఉన్న వారికి) రూ.25,000/- లు. పేదరిక స్థాయి ఎగువన ఉన్న వారికి రూ.18,750/- (మిగిలిన రూ.6,250/- రాష్ట్ర ప్రభుత్వము గాని లేక లబ్ధిదారు గాని భరించాలి) | 100% | --- | --- |
| 10. | వృత్తి నైపుణ్యము నందు పెంపుదల కొరకు శిక్షణ | 20 మంది సభ్యుల బృందానికి రూ.3.00 లక్షలు – నేత శిక్షణకు | 100% | --- | --- |
| | | రూ.1.00 లక్షలు – రంగుల అద్దకమునందు శిక్షణ | 100% | --- | --- |
| | | రూ.0.50 లక్షలు డిజైనింగ్ నందు శిక్షణ | 100% | --- | --- |
| | | 50 మంది సభ్యుల బృందానికి సంస్థ నిర్వహణ శిక్షణకు రూ.0.25 లక్షలు | 100% | --- | --- |

**గమనిక:**

1. రాష్ట్ర ప్రభుత్వము పథకమును అమలు జరిపే సంస్థ అయినట్లుతే క్లష్టర్ ప్రాథమిక సర్వేకు, డయాగ్నోస్టిక్ సర్వేకు, స్వయం సహాయక బృందాల ఏర్పాటుకు అవసరమయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి.
2. రాష్ట్ర ప్రభుత్వము గాని అనుబంధ విభాగాలు గాని పథకము అమలు జరిపే సంస్థ అయినట్లయితే ప్రాజెక్టు నిర్వహణ వ్యయం క్లష్టరుకు రూ.25,000/- లు మాత్రమే మంజూరు చేయబడును.

**చేనేత అభివృద్ధి కొరకు ‘ గ్రూపు’ విధానము:**

1. క్లష్టర్ విధానము అమలు చేయుటకు వీలుగాని, భౌగోళిక అనుసంధానత కలిగి యున్న ప్రాంతాల చేనేత కార్మికుల అభివృద్ధి కొరకై ప్రాజెక్టు పద్ధతిలో ఈ గ్రూపు విధానము అమలు చేయబడుతుంది. ఈ పథకము ఒకే విధమైన ఉత్పాదక లక్షణాలను కలిగి యున్న గ్రామీణ/పట్టణ ప్రాంతాలలో ఈ విధానము అమలు చేయబడుతుంది.

2. ఒక్కొక్క గ్రూపులో 10 మంది సభ్యులు ఉండుట ఉప యుక్తము. గ్రూపు స్వయం సహాయక బృందాల యందు సభ్యులుగాని/ప్రాథమిక చేనేత సహకార సంఘముల యందు సభ్యులుగాని/స్వతంత్ర సభ్యులు గాని చేనేత గ్రూపులలో చేరవచ్చును.

**ఈ పథకము క్రింద ఆర్థిక సహాయము పొందు అంశములు:**

1. **ప్రాథమిక ఉత్పాదకాలు:-** ఈ అంశము క్రింద మార్జిన్ మనీ, నూతన మగ్గము, డాబీ, జాకార్డు, ఇతర పరికరములకు సహాయము అందించబడును.

2. **వృత్తి నైపుణ్యముల పెంపుదల:-** నేత శిక్షణ, రంగుల అద్దకముపై శిక్షణ, డిజైనింగ్ లో శిక్షణ, నిర్వహణ యందు శిక్షణకు సహాయము అందించబడును.

3. **వ్యక్తిగత వర్క్ షెడ్ నిర్మాణము:-** వ్యక్తిగత వర్క్ షెడ్ నిర్మాణము కొరకు ఆర్థిక సహాయము అందించబడును.

**పార్టు – సి:**

**చేనేత సంస్థలకు ఆర్థిక సహాయము:**

**మార్కెటింగ్ ప్రోత్సాహకములు:-** గత మూడు సంవత్సరములలో జరిపిన సరాసరి అమ్మకాల పై 10 శాతము మార్కెటింగ్ ప్రోత్సాహకముగా చేనేత సంస్థలకు ఆర్థిక సహాయము అందించబడును. ఈ పథకమునకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు 50:50 నిష్పత్తిలో నిధులు సమకూర్చును.

ఈ పథకము క్రింద చేనేత కార్పోరేషన్, రాష్ట్రస్థాయి అత్యున్నత చేనేత సహకార సంఘములు (ఆప్కో) ప్రాథమిక చేనేత సహకార సంఘములు, మరియు జాతీయ స్థాయి చేనేత సంస్థలు ఈ పథకము క్రింద మార్కెటింగ్ ప్రోత్సాహకము పొందవచ్చును.

**చేనేత సంస్థల బలోపేతము:**

జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి చేనేత సంస్థల ఆర్థిక పునర్నిర్మాణమునకు ఈ పథకము క్రింద సహాయము పొందవచ్చును.

కేంద్ర రాష్ట్ర పభుత్వములు 50:50 నిష్పత్తిలో నిధులు సమకూర్చును.

**పార్టు – డి:-**

నూతన ఆలోచనలు, పబ్లిసిటీ, మానిటరింగ్, పర్యవేక్షణ, శిక్షణ, మూల్యంకణాల నిర్వహణకు సహాయము.

-o0o-